# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2017 - 2018

## జనరల్ సైన్స్ పేపర్

## (తెలుగు మాధ్యమం)

## పార్ట్ - ఎ & బి

తరగతి : 6 (మార్కులు : 80) సమయం : 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నా పత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నాపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నాపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60

## పార్టు - ఎ

### విభాగం - I

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు $4 \times 2 = 8$

1. క్రింది పదార్థాలను అయస్కాంత, అనయస్కాంత పదార్థాలుగా వేరు చేసి రాయండి.

గాజు, ఇనుపమేకు, ప్లాస్టిక్ స్కేలు, జామెట్రిబాక్స్, డస్టర్, చాక్‌పీస్, రబ్బరు, స్క్రూ

2. నల్లని మేఘాలు వర్షంగా కురవడంపై నీకు కలిగిన సందేహాలను తీర్చుకోవడానికి ఎలాంటి ప్రశ్నలు వేస్తావో రెండింటిని రాయండి?

3. నీటిలో కరిగే పదార్థాలకు, కరగని పదార్థాలకు ఉదాహరణలు రాయండి?

4. మీ పరిసరాలలో చీమలను గమనించివుంటారు. చీమల నుండి మీరేమి నేర్చుకొన్నారో రాయండి?

## విభాగం – II

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు **5 × 4 = 20**

5. క్రింది పట్టికను నింపండి

| క్ర.సం. | మొక్క పేరు | మొక్కలో తినేభాగం |
|---|---|---|
| 1 | మెంతి | ............................ |
| 2 | క్యాబేజి | ............................ |
| 3 | ముల్లంగి | ............................ |
| 4 | లవంగాలు | ............................ |
| 5 | ఇంగువ | ............................ |

ii) మనం మొక్కల పూవులను ఆహారంగా తీసుకుంటామా? అయితే ఏ మొక్కల్లో పూలను ఆహారంగా తీసుకుంటాము?

6. ఎండా కాలంలో ఎక్కువ వేడికి నీరు త్వరగా ఎక్కువగా భాష్పీభవనం చెందినప్పటికీ వర్షాలు ఎందుకు కురవవో కారణాలను ఊహించి రాయండి.

7. ఈ ప్రయోగాన్ని మీ తరగతిలో చేశారు కదా!



అ. ఈ ప్రయోగంలో మీరేమి పరిశీలించారు?

ఆ. ఈ ప్రయోగం ద్వారా ఏమి నిర్ధారిస్తావు?

8. మీ వంటగదిలో లభించే పదార్థాలను చాలాసార్లు చూచి వుంటారు. అందులో నీటిలో మునిగే వాటిని, తేలేవాటిని పట్టికలో రాయండి.

| నీటిలో మునిగేవి | నీటిపై తేలేవి |
|---|---|
| | |

9. క్రింది వాక్యాలను చదవండి మీరైతే ఎలా స్పందిస్తారో రాయండి.

అ) విషపూరిత రసాయనాల వల్ల కప్పలన్నీ చనిపోతున్నాయి.

ఆ) జంతువుల ఆహారపు అలవాట్లను బట్టి సమతుల్యత ఉంటుంది.

## విభాగం - III

గమనిక:
1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. వాటినుండి ఒకటి ఎంపిక చేసుకొని రాయాలి.
3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు $4 \times 8 = 32$

10. ఎ) వడలు చేయడానికి కావలసిన వంట దినుసులు ఏవి? దోశలు చేయడానికి అవే దినుసులు ఉపయోగిస్తారా? మీ జాబితాలో గుర్తించి భేదాలను తెల్పండి.

(లేదా)

బి) మీ ఇంటిలోని పారదర్శక, అపారదర్శక పదార్థాలను వేరు వేరుగా రాయండి.

11. ఎ) అ) అయస్కాంత ధృవాలను గుర్తించడానికి నీవేమి ప్రయోగం చేశావు?


ఆ) అందుకు కావలసిన వస్తువులేమిటి?

ఇ) ఈ ప్రయోగంలో నీ పరిశీలనలు ఏమిటి?

ఈ) అయస్కాంతానికి ఎన్ని ధృవాలున్నాయి? వాటి పేర్లేమిటి?

(లేదా)

బి)



అ) చిత్రంలో చూపిన ప్రయోగాన్ని ఎందుకు నిర్వహించావు?

ఆ) నీ పరిశీలనలు ఏమిటి?

ఇ) వాయు పదార్థాలు రెండింటిని రాయండి?

12. ఎ) క్రింది పట్టికను పూరించండి.

ఆవు, సింహం, మానవుడు, కుక్క, కుందేలు, పిల్లి, కాకి, సీతాకోక చిలుక, రామచిలుక, ఉడుత, ఏనుగు, జిరాఫీ, తొండ, పిచ్చుక.

| క్ర.సం | ఆహార వర్గం | ఉదాహరణలు |
|---|---|---|
| 1 | మొక్కలను మాత్రమే తినేవి | ............................ |
| 2 | జంతువులను మాత్రమే తినేవి | ............................ |
| 3 | రెండింటిని తినేవి | ............................ |

అ) మొక్క భాగాలను తినే వాటినేమంటారు?

ఆ) జంతువులను మాత్రమే తినే వాటిని ఏమంటారు?

(లేదా)

బి) క్రింది పట్టికను నింపండి.

| క్ర.సం | జంతువు | ఏమితింటాయి/తాగుతాయి | ఆహారం ఎలా సంపాదిస్తాయి? |
|---|---|---|---|
| 1 | పిచ్చుక | | |
| 2 | పిల్లి | | |
| 3 | ఏనుగు | | |
| 4 | ఈగ | | |
| 5 | బల్లి | | |
| 6 | ఆవు | | |
| 7 | కుక్క | | |
| 8 | దోమ | | |

అ) పై వాటిలో ముక్కుతో ఆహారాన్ని సంపాదించేవి ఏవి?

ఆ) ఏనుగు, దోమ ఆహారాన్ని ఎలా సంపాదిస్తాయి?

13. ఎ) అ) వివిధ రకాల అయస్కాంతాల బొమ్మలు గీయండి. వాటి పేర్లు రాయండి.

ఆ) వాటి ధృవాలను గుర్తించండి

(లేదా)

బి) అ) జలచక్రం పటం గీయండి

ఆ) సాంద్రీకరణకు అడవులకు గల సంబంధాన్ని రాయండి.

Regd.No. | 5B | Marks:

# సంగ్రహణాత్మక మదింపు - 1 : 2017 - 2018

## జనరల్ సైన్స్ పేపర్
## (తెలుగు మాధ్యమం)
## పార్ట్ - బి

తరగతి : 6 (మార్కులు : 20) సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణం | $AS_1$ | | | | | $AS_2$ | | | $AS_3$ | | $AS_4$ | | $AS_5$ | $AS_6$ | | | మొత్తం | గ్రేడ్ |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| ప్రశ్నల సంఖ్య | 1 | 3 | 5 | 10 | 14-29 | 2 | 6 | 30-31 | 7 | 11 | 8 | 12 | 13 | 4 | 9 | 32-33 | | |
| మార్కులు | | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ..................................

విద్యార్థులకు సూచనలు :-

1. ప్రతి ప్రశ్నకు 1 మార్కు
2. ప్రతి ప్రశ్నకు కింద 4 ఐచ్చికాలు కలవు. వాటిలో సరియైన జవాబును ఎంచుకొని దాని ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
3. కొట్టివేతలకు, దిద్దుబాటు జవాబులకు మార్కులు ఇవ్వబడవు.

14.  ఈ ఆహారపు దినుసు పేరేమిటి? ( )

A) యాలుకలు B) లవంగాలు C) జీలకర్ర D) మిరియాలు

15. క్రింది వాటిలో మాంసంతో పాటు గుడ్లును ఇచ్చేది ( )

A) మేక B) కోడి C) గొర్రె D) కుందేలు

16. క్రింది వాటిలో అయస్కాంతంతో ఆకర్షిపబడేవి ( )

A) చెక్క B) గాజు C) కాగితం D) ఇనుపమేకు

17. చెరువులో నీరు నీటిఆవిరిగా మార్చే ప్రక్రియ ( )

A) సాంద్రీకరణ B) ఘనీభవనం C) భాష్పీభవనం D) ఆగ్నేయ

18. జూన్ నుండి సెప్టెంబర్ వరకు కురిచే వర్షాలు ఈ ఋతుపవనాల వలన కురుస్తాయి ( )

A) నైరుతి B) ఈశాన్య C) వాయువ్య D) ఆగ్నేయ

19. ఈ అయస్కాంత ధృవాలు | S N | | N S | ( )

A) వికర్షిస్తాయి B) ఆకర్షిస్తాయి C) ప్రేరణ D) దిశాధర్మం

20. సరిగా జతపరచిన దానిని గుర్తించండి ( )

| | | |
|---|---|---|
| i) కుక్క | ( ) | a) వినికిడితో |
| ii) గద్ద | ( ) | b) వాసనతో |
| iii) గబ్బిలం | ( ) | c) దృష్టితో |

A) a,b,c B) c,b,a C) b,a,c D) b,c,a

21. మనం పాలకోసం ఆవును పెంచినట్లు చీమలు "హనీడ్యూ" పదార్థం కోసం వీటిని పెంచుతాయి. ( )

A) వానపాములను B) ఏఫిడ్లను C) దోమలను D) ఈగలను

22. ఈ ఆహారపు గొలుసులో ఏది వుండాలో గుర్తించండి ( )

గడ్డి — మిడత — ? — గ్రద్ద

A) జింక B) మేక C) పాము D) గొర్రె

23. క్రింది వాటిలో నీటిపై తేలేవి ( )

i) కిరోసిన్ ii) నూనె iii) నెయ్యి iv) పెట్రోల్

A) i,ii B) ii, iii C) i,iii,iv D) i,ii,iii,iv

24. క్రింది వాటిలో పారదర్శకం కానిది ( )

A) బల్బు B) కళ్ళజోడు C) అద్దం D) గాజు బీకరు

25. వీటిలో పాత్రను బట్టి ఆకారం మార్చుకోనివి ( )

A) చక్కెర B) ఇసుక C) పాలు D) ఇటుక

26. క్రింది వాటిలో పులియబెట్టి వండే ఆహారం ( )

A) ఇడ్లీ B) పూరి

C) ఆమ్లేట్ D) బిర్యాని

27. రాజస్థాన్ : రొట్టెలు : : ఆంధ్రప్రదేశ్ : - ( )

A) పిజ్జా B) బర్గర్ C) బ్రెడ్ D) అన్నం

28. క్రిందివాటికి నోటిలో పళ్ళు ఉంటాయి. ( )

A) కాకి B) గ్రద్ద C) బాతు D) కోడి

29. చూషకాల ద్వారా రక్తాన్ని పీల్చే జంతువు ( )

A) పాము B) జలగ C) వానపాము D) కప్ప

30. క్రింది వాటిలో సరైన వాక్యాలేవి ( )

1. వేడి చేయడం వలన పదార్థాల స్థితులను మార్చవచ్చు

2. నీటిని చల్లబరిస్తే ఘనస్థితిని పొందుతుంది.

A) 1,2 సరైనవి కావు

B) 1 సరైనది, 2 సరికాదు

C) 1 సరికాదు, 2 సరైనది

D) 1,2 సరైనవి

31. వెడల్పు వళ్ళెంలోని నీటిని తిరుగుతున్న ఫ్యాన్ క్రింద వుంచితే ఏమి జరుగుతుంది ( )

A) భాష్పీభవనం జరగదు

B) భాష్పీభవనం వేగంగా జరుగుతుంది.

C) భాష్పీభవం నెమ్మదిగా జరుగును

D) ద్రవీభవనం జరుగును

32. రవి అయస్కాంతాన్ని తయారు చేయాలనుకున్నాడు. ఇనుప మేకుపై ముందుకు వెనుకకు దండాయస్కాంతాన్ని అనేకసార్లు రుద్దాడు. ఏమైవుంటుంది. ( )

A) మేకు అయస్కాంతమయింది

B) మేకు అయస్కాంతం కాలేదు

C) మేకు విరిగిపోతుంది.

D) మేకు వంగిపోయింది.

33. ఒక కొలనులోని కప్పలన్నీ నాశనమయ్యాయి. ఆకొలనులోని ఆహారపు గొలుసు ఏమవుతుందో ఊహించండి. ( )

A) కప్పపై ఆధారపడు జీవులు తగ్గుతాయి.

B) కొంగల సంఖ్య ఎక్కువవుతుంది.

C) దోమలు వాటి లార్వాలు తగ్గుతాయి.

D) ఆహారపు గొలుసుపై ప్రభావం చూపుతాయి.